



**గంగవరపు ప్రమీల**

బిందు చప్పున కళ్ళు మూసేసుకొంది. అతడు చెప్పింది వింటుంటే భయం, వణుకు అమె వెన్నెముకలోంచి జరజరాపాకాయి ఊహించని విషయం ఇది. అతడు ఇంతదూరం ఆలోచిస్తాడని అనుకోలేదు. ఏంచేయాలి? ఒకవేళ వెళ్ళిపోతే .... అయ్యో! ఇంకేమైన ఉందా?

"టక్ .... టక్ .... టక్"

చదువుతున్న నవల పక్కన పడేసి, ఒడిలో నిద్రపోతున్న పిల్లాడిని మంచంమీద పడుకో పెట్టి వచ్చి తలుపు తీసింది బిందు.

"నువ్వా?" తలుపు తీస్తూనే ఆనందంతో, ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరవుతూ అంది.

రాజు చిన్నగా నవ్వాడు. ఇద్దరు ఒకరి నొకరు అబ్బురంగా చూసుకోసాగారు. అతడు తలుపవతల, ఆమె తలుపు లోపల. ఇద్దరిమధ్య ద్వారబంధం.

కాసేపటికి రాజే అన్నాడు. "లోపలికి రావచ్చా?"

బిందు సిగ్గుపడిపోయింది. చటుక్కున పక్కకు కదులుతూ, "రా లోపలికి" అంది తడబడుతూ.

రాజు లోనికొచ్చి కూర్చున్నాడు. అనుకోకుండా అంత అకస్మాత్తుగా అతడిని చూస్తున్నందుకు ఆమె, ఆమెను చూస్తూ అతను, ఇద్దరు సంతోషంతో ఉక్కిరిబిక్కిరవసాగారు.

మళ్ళీ ముందుగా రాజే అన్నాడు. "పెళ్ళి అయినాకూడా నువ్వేమి మారలేదు బిందూ! ఎంతమందేమిటి పిల్లలు?" నిలువున ఆమెను పరీక్షిస్తూ, కళ్ళు నిండుగా ప్రేమను కురిపిస్తూ అడిగాడు.

"ఇద్దరు. ఇద్దరూ మగపిల్లలే! మరి నీకు?" ఆపేక్షగా చూస్తూ అడిగింది.

వెంటనే అతడి ముఖం మారిపోయింది. విషాదంగా ఆమెవేపు చూశాడు.

"నువ్వు మర్చిపోయినంత తేలిగ్గా నే నిన్ను మర్చిపోలేదు బిందూ! ఇప్పుడేకాదు, జీవితాంతం నిన్ను మర్చిపోలేను ఇంకొకరిని చేసుకోను. చచ్చేదాకా నిన్నే ప్రేమిస్తుంటాను" ఆవేశంతో, బాధతో చెప్పాడు.

అతడి మాటలు వింటూనే ఆమెకూడా ముఖం దించుకుంది. కాని అతడి హృదయంలో ఎప్పటికీ చెరగనిముద్రగా నిల్చిపోయినందుకు సంతోషంతో నిలువెల్లా పులకించిపోయింది. ఎంతో గర్వంగా అనిపించింది. ఆమె కళ్ళకు అతడు .... దేవదాసు, సలీంలకు ఏ మాత్రం తీసిపోనట్టుగా కనిపించాడు. చూసేకొద్దీ అతడి మీద మరింత ప్రేమ పుట్టుకొచ్చింది. పెళ్ళి కాకముందు అతడితో పంచుకొన్న తీపి గుర్తులన్ని ఒక్కసారిగా కళ్ళముందు నిలిచాయి.

అతను బాధపడటం చూసి తనుకూడా విచారపడుతూ మధ్యమధ్యలో ఆరాధనతో అతనివైపు చూడసాగింది.

"బిందూ! నే గుర్తొస్తానా ఎప్పుడయినా?"

బిందు చప్పున నమ్మకంగా తలూపింది.

"నే నమ్మను. మీ ఆయన, యీపిల్లలు .... నీకు నీ సంసారంతోనే రోజంతా గడిచిపో తుంది కాబోలు. ఇక నేనెప్పుడు గుర్తొస్తాను?" నిష్ఠూరంగా అన్నాడు.

"లేదు రాజూ! ప్రతిక్షణం నువ్వు గుర్తొస్తావు. నిజం .... ఇదివరకటి రోజులు అన్నీ నాకు గుర్తే! నీలాగా నేను బయటకి చెప్పుకో లేను. అంతే తేడా!" కళ్ళల్లో నీరు తిరుగుతుండగా చెప్పింది.


"నిజంగానా!" అతడి కళ్ళు దీప్తితో వెలిగాయి.

"ఉండు కాఫీ తెస్తాను" కళ్ళు తుడుచుకొని వెళ్ళబోయింది లోపలికి.

"వద్దు, వద్దు .... ఉన్న ఈ కొద్దినిమిషాలు నిన్ను చూడని. మళ్ళీ ఎప్పటికో నిన్ను చూడటం. నీకన్నా నాకు 'కాఫీ' ఎక్కువ కాదు".

బిందు ఆగిపోయింది. అతడి ప్రతిమాటలో ప్రేమ ఉట్టిపడుతుంది.

"నేనిక్కడున్నానని ఎలా తెలుసు?" అమాయకంగా అడిగింది




రాజు నవ్వాడు. "నా ప్రేమ దేవత ఎక్కడుంటుందో ఆ మాత్రం తెలుసుకోలేని మూర్ఖుడననుకున్నావా? చాలాసార్లు వచ్చి నిన్ను కలుద్దామని అనుకునేవాడిని బిందూ! కాని ఎందుకో మళ్ళీ మనసొప్పేది కాదు. ఎందుకంటే నువ్వు మరొకరి సొత్తుగా గుర్తొస్తేనే భరించలేనంత బాధగా వుండేది. చాలాసార్లు నిన్ను చూడాలని ప్రయత్నించినా, వెంటనే మానుకొనేవాడిని. ఇప్పుడయితే ఇక ఉండలేకపోయాను. నిన్ను ఒక్కసారి పలకరించి, కళ్ళారా చూసుకొని వెళ్ళాలని నిర్ణయించుకుని వచ్చాను. సుఖంగా ఉన్నావను కొంటా!"

బిందు మాట్లాడలేదు. కాసేపయింతర్వాత—

"ఉద్యోగం చేస్తున్నావా?" అడిగింది.

"ఊఁ.... శలవు పెట్టి వచ్చాను" చెప్పాడు. "మీ ఆయన....?"

"ఆఫీసునుంచి ఇంకా రాలేదు. వచ్చే టైము అయింది"

ఆ తరువాత కొంతసేపు వారిద్దరిమధ్యా మాటలు కరువయ్యాయి. బిందువైపు చూస్తూ కూర్చుండిపోయాడు రాజు.

తనవైపు తదేకంగా చూస్తున్న రాజు చూపులకు తట్టుకోలేక బిందు సిగ్గుపడింది. "ఏమిటలా చూస్తున్నావ్?" అడిగింది.

రాజు తప్పు చేసినవాడిలా తల తిప్పు కొన్నాడు.

"ఇక వెళ్తా" లేచి నిల్చుంటూ అన్నాడు.

అతడు అంత తొందరగా వెళ్ళటం ఆమెకు ఇష్టంలేదు. కాని భర్త వచ్చే వేళవుతుంది. తప్పదు.

బిందు కళ్ళెత్తి రాజువైపు చూసింది. అతడు సూటిగా ఆమెనే చూస్తున్నాడు. అతడి చూపులో అనంతకోటి ప్రేమ తొణికిసలాడుతుంది. ఇద్దరి చూపులు విడదీసుకోలేనంతగా ముడిపడుతున్నాయి.

"బిందూ!" అస్పష్టంగా పిలిచాడు.

ఆ పిలుపుకు ఆమె గుండె లయతప్పింది. నాగస్వరం విన్న నాగులా అతడినే చూడ సాగింది. ఆ క్షణంలో భర్త వస్తాడనే ధ్యాసే లేదు ఆమెకు.

"వెళ్ళనా?"

అప్రయత్నంగా ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి. జవాబు చెప్పలేదు. కళ్ళలో నిలిచిన నీరు జాలువారటానికి సిద్ధంగా వున్నాయి.

సంశయిస్తూనే అతడు ఆర్తితో రెండు చేతులు చాపాడు. మరుక్షణం ఆ చేతులలో ఆమె వాలిపోయింది.

"బిందూ.... బిందూ....!" అతడి చేతులు ప్రేమతో, ఆర్తితో, అనురాగపూర్వకంగా ఆమెను అక్కున చేర్చుకున్నాయి. అప్పటి వరకు అతడి మనస్సులో ఆమెయెడల వున్న శంకలన్నీ పటాపంచలై పోయాయి. ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. తన బిందు ఏం మారలేదు. మహా సామ్రాజ్యాలు గెలిచినంతగా సంబరపడ్డాడు.

"బిందూ! నువ్వు మారలేదు. నన్ను మర్చిపోయావనుకొన్నాను" ఆమె జుట్టు నిమురుతూ అన్నాడు.

బిందు కళ్ళుతెరిచి అతడివైపు చూసింది.

"రాజూ! పరిస్థితులవలన నిన్ను చేసుకోలేకపోయినంత మాత్రాన, నిన్ను మర్చిపోయాననుకొన్నావా? ఆరోజు అమ్మా నాన్నల బలవంతం మీద ఈ పెళ్ళి చేసుకోవాల్సివచ్చింది. అప్పుడు నువ్వు 'టైఫాయిడ్' జ్వరంతో హాస్పిటల్‌లో ఉండటం నా దురదృష్టం. నాకు చెప్పకుండానే

నాన్న సంబంధం మాట్లాడేసుకుని, ముహూర్తంకూడా పెట్టించుకొని వచ్చారు సంగతి విని నేను నీ గురించి చెప్పాను. నాన్న వినలేదు. తను పెద్దలకిచ్చినమాట తప్పనని, పరువు, ప్రతిష్ఠ అంటూ నా నోరు నొక్కేశారు. పారిపోదామనుకొన్నా కూడా.....నీవు లేకుండా ఎక్కడికి వెళ్ళాలి? ఏం చేయాలో అర్థంకాలేదు. అప్పటి నా బాధ....ఏంచేయను అందుకనీ....అందుకనీ...." వెక్కి వెక్కి ఏడుస్తూ చెప్పింది.

రాజు మౌనంగా విన్నాడు. బుజ్జగిస్తున్నట్టుగా ఆలోచిస్తూ ఆమె వీపు నిమరసాగాడు.

ఇప్పుడు ఎన్ని అనుకొన్నా ప్రయోజనం లేదు. జరిగిందేదో జరిగిపోయింది. ఈ దేశంలో పెద్దవాళ్ళ మూర్ఖత్వానికి తమలాంటివాళ్ళు బలయిపోవటం ఆచారంగా వస్తున్నది. తరాలు గతిస్తున్నా, రోజులు మారుతున్నా పెద్దవాళ్ళ మనస్సుల్లో మటుకు మార్పులేదు. కాని ఈ బాధ ఎన్నటికీ తీరనిది.

కాసేపటికి బిందువైపు చూస్తూ "మరి వెళ్ళేదా?" అడిగాడు రాజు.

బిందు తలూపుతూ, "రేపు మరికాస్త ముందు రాకూడదూ!" అడిగింది.

రాజు చిరునవ్వుతో ఆమె కళ్ళమీద చిన్నగా ముద్దుపెట్టుకుని, "అలాగే" అంటూ చెప్పి వెళ్ళిపోయాడు.

రాజు వెళ్ళిపోయినతర్వాత బిందు దుఃఖం ఆగలేదు. వెళ్ళి మంచంమీద పడుకొని చాలా సేపు ఏడ్చింది.

* * *

"బిందూ!" వస్తూనే హడావుడిగ పిలుస్తూ లోనికొచ్చాడు భాస్కర్.

"ఏమిటోయి అలా ఉన్నావ్?" ఎదురుగ వచ్చి ముభావంగ నిల్చునిఉన్న భార్యను చూస్తూ అడిగాడు.

ఆమె జవాబు చెప్పేలోగ మరింతలోనే ఏదో గుర్తొచ్చినట్టు.

"బిందూ, నా బట్టలు అవి సర్దాలి. అర్జంటుగ ఈ రాత్రి తొమ్మిది గంటల బండికి ఊరెళ్తున్నాను. ఐదు రోజులవరకురాను. పిల్లలేరీ? సరేగాని ముందు ఒక కప్పుకాఫీఇవ్వు తరువాత నీళ్ళుపెట్టు స్నానంచేసాను" చెప్తూ లోనికి నడిచాడు.

బిందు మౌనంగ వెనుకనే నడిచింది.

* * *

"బిందూ!"

"ఊఁ"

"మీ ఆయనెప్పుడొస్తాడన్నావ్?

"ఎల్లుండి సాయంకాలం"

"ఈ మూడురోజులు నాకు స్వర్గాన్నే చూపావు బిందు. నా జన్మతరించింది. నేనొక మాటడిగేదా! ఏమనుకోవుకదా?"

"ఏమిటి?" అతడివేపుచూస్తూ గొముగ అడిగింది.

"ప్లీజ్, బిందూ మనం ఎక్కడైనవెళ్ళిపోదాం" నెమ్మదిగ గుసగుస చెప్పాడు రాజు.

అతడు చెప్పేది వింటూనే బిందు ఒక్కసారిగ ఉలిక్కిపడింది. తెల్లబోయి భయంగ అతడివేపు చూసింది.

"ఎందుకలా భయపడుతున్నావ్? ఈమూడు రోజులు నీతో గడిపిన క్షణాలు ఎప్పటికి మర్చిపోలేనివి బిందూ! ఎప్పటికి ఇవి శాశ్వతంగ

వీళ్లేదు మల్లిక్






**సగం**

"అదేమిటి మాస్టారూ! నేను సగంలెక్క కరెక్టుగానే చేసా కదండి. మరి సున్నా మార్కులిచ్చా రేమిటండి?" అడిగాడు ఆనందం.

"అవున్రా! ఆ లెక్కకు ఎనిమిది మార్కులు. రెండు సున్నాలు కలిపితే ఎనిమిది. సగం రైటు కాబట్టి సగం మార్కులిచ్చా" అన్నారు లెక్కల మాస్టారు.

—ఎమ్. రాజలింగం (బోడపల్లి)

ఉండాలంటే మనం ఎక్కడైనా వెళ్ళిపోవాలి. ఏమంటావ్? నీమీద ఎంతో ప్రేమ ఉండబట్టే నిన్ను వదులుకోలేక ఇలా అడుగుతున్నాను? పిల్లల గురించి అంటావా? వాళ్ళనికూడ తెచ్చేయి చక్కగా ఉంచుకొందాం. ఎలాగన్న చేయి. నా అభ్యంతరంలేదు. మోసంచేస్తానని మటుకు అనుకోకు కావాలంటే పెళ్ళిచేసుకొందాం బిందూ!....మాట్లాడు..చెప్పు ఏమంటావ్?" ఆమె కళ్ళల్లో కళ్ళుపెట్టిచూస్తూ అడిగాడు.

బిందు చప్పున కళ్ళు మూసేసుకొంది. అతడు చెప్పింది వింటుంటే భయం, వణుకు ఆమె వెన్నెముకలోంచి జరజరాపాకాయి. ఊహించని విషయం ఇది. అతడు ఇంత దూరం ఆలోచిస్తాడని అనుకోలేదు. ఏం చేయాలి? ఒకవేళ వెళ్ళిపోతే.... అయ్యో! ఇంకేదైన ఉందా? అమ్మ, నాన్న బంధువులు, స్నేహితులు, పరిచయస్తులు తెలిసినవాళ్లు, అందరూ ఏమనుకొంటారు? ఎంత నీచంగ తలపోస్తారు? నీతిలేనిదానిగ.... ఆడదానికి ఇంతకన్న అవమానం ఇంకొకటుందా? చూస్తూ....చూస్తూ....ఇంత అవినీతి పనికి ఛ....ఛ....

ఆ క్షణంలో ఈ మూడురోజులు ఆమెచేసిన అవినీతి పనినే మర్చిపోయింది.

"బిందూ....ఏమిటి ఆలోచిస్తున్నావ్? ఇటు చూడు. నామీద నమ్మకంలేదా? నీకు ఇష్టంలేదు కదూ! అందుకనేనువ్వు ఏం మాట్లాడటంలేదు. నాకు తెలుసు. నువ్వు సంతోషిస్తున్నావ్! అందుకనే ఇంత ఆలోచన. నువ్వు ఇలా అప్పుడప్పుడు నాదానివి అనుకోవటంకాదు



**పోవాలంటే**

బహిరంగసభ జరుగుతోంది.
వినాయకరావు ఉపన్యాసం దంచేస్తున్నాడు.
"మనదేశం ముందుకు పోవాలంటే....
ముందుకు పోవాలంటే... పోవాలంటే...."
అరిగిపోయిన రికార్డులా వుంది
"మనమంతా తొయ్యాలి" పూర్తిచేశారు సభికులు.

—పి. జయప్రసాద్ (విజయవాడ)

బిందూ నాకు కావాల్సింది. ఎప్పటికి పూర్తిగ జీవితాంతం నువ్వు నాతోనే ఉండాలి. నిన్ను వదులుకోలేను. మన మధ్య ఇంత జరిగిం తర్వాత నిన్ను వదిలి ఒక్కక్షణంకూడ ఉండలేను. బిందూ! నీమీద నాకు ఇంత పిచ్చిప్రేమ ఎందుకో చెప్పలేను. నువ్వులేనిదే నేనుమటుకు ఒక్కక్షణంకూడ విడిచి బ్రతికి ఉండలేను. బాగ ఆలోచించి నాకు రేపురాత్రి ఏ సంగతి చెప్పు సరేనా? రేపుమళ్ళ ఇదే టైంకి పన్నెండు గంటలకొస్తా" ఆవేశంతో ఆమెను చుట్టుకు పోతు చెప్పాడు.

బిందుకు మొదటిసారిగ తను ఎంత పొరపాటుపనిచేసిందో అర్థమయింది. పెళ్ళయి భర్త, పిల్లలుఉన్న తను పెళ్ళికి ముందు ప్రేమించినవాడు కనబడగానే వశం, మనస్సు సర్వం మరిచిపోయింది. పరిస్థితులు ఇలా తిరుగుతాయని ఊహించలేదు. అనవసరంగ రాజుకి ఇంత చనువు, అవకాశంఇచ్చి పొరపాటుచేసింది. ఇప్పుడతడు ఏం చెప్పినా వినే స్థితిలోలేడు. అప్పుడే ఏదో మాట్లాడి పంపించేస్తే సరిపోయేది. తనకేం తెలుసూ! ఇతడు ఇంతదూరం ఆలోచిస్తాడనీ! ఇప్పుడేం చేయాలి? ఏదో తెలియని బలహీనత, తన్ను వంచించింది. ఇతడిది ప్రేమ అనుకోవాలా? పిచ్చిఅనుకోవాలా? అయినా ఇంత ప్రేమను భరించేస్థితిలో తనులేదు. ప్రేమముదిరి ఎక్కువయితే అదిపిచ్చికిందకి మారి ఇలాగేవాగుతాడు కాబోలు వీళ్ళకి మంచి, చెడు.... సంఘం.... ఇవేవి కంటికి కనబడవు కాబోలు. రాజుకి ఎలాగో మెల్లగ నచ్చచెప్పాలి. అలాటి ఆలోచనలేవి పెట్టుకోవద్దని గట్టిగ చెప్పాలి.

"బిందూ! ఏమిటంత పరధ్యానం! ఇప్పుడే ఎందుకంత ఆలోచించటం? రేపంతా టైం ఉందిగ" అంటూ మరింత దగ్గరగ లాక్కున్నాడు. ఆమెను మరి మాట్లాడనియ్యలేదు.

* * *

రాజు నడుస్తు టైం చూసుకొన్నాడు. సరిగ్గ పన్నెండు గంటలయింది. ఇంటిముందుకొచ్చి నెమ్మదిగ తలుపులునెట్టాడు. మెల్లగ తెరచుకొన్నాయి. లోనికివచ్చి తలుపులుబోల్టుబిగించి తిరిగిచూసాడు. పిల్లలిద్దరు నిద్రపోతున్నారు. బిందు ప్రక్కగా కూర్చొనిఉంది.

రాజుని చూడగానే తలొంచుకొంది. రాజు తిన్నగ 'బెడ్‌రూమ్'లోకి నడిచి బిందుని పిలిచాడు.

బిందుకు వెళ్ళాలనిపించలేదు. మరోసారి పిలవటంతో అయిష్టంగలేచివెళ్ళింది. ఈ రోజు తెల్లవారిందగ్గరనుంచి ఆమె ఆలోచిస్తునేఉంది. ఆలోచించే కొద్ది ఆమెకు రాజుమీద కోపం, అసహ్యం వేసోంది. అయిష్టత పెరిగిపోతుంది. త్వరగ అతడిని వదిలించుకోవాలనే తపనఉంది. ముందటిలా ఈ రోజు అతడిని చూడగానే కళ్లు ఆనందంతో పొంగిపోవటంలేదు. మనస్సువశం తప్పటంలేదు. గుండెలయ తప్పటంలేదు. ఇప్పుడు ఏదో విధంగ అతడిని వదిలించుకోవటమే ఆమె ఉద్దేశం.

అసలు మొంచే ఎందుకు పరిచయం అయ్యాడు! అని ఇప్పుడు బాధపడ్తోంది. తను చేసిన పనికి సిగ్గుపడుతుంది. భర్తను మోసం చేసింది. ఆమెకు తనమీద తనకె అసహ్యంగ ఉంది. రాజుని చూస్తుంటే ఇప్పుడు మరీ అసహ్యం వేస్తోంది. తన జీవితాన్ని నాశనం చేయటానికివచ్చిన చీడపురుగులా అతడు కనిపిస్తున్నాడు. అతడలాలేచి రమ్మని అడగకపోతే? తను రాజుని ఇంతగ అసహ్యించుకొనేదా!

"బిందూ! ఏమిటలా నిలబడిపోయావ్? ఇలారా!" లాలనగ పిల్చాడు రాజు.

బిందు అయిష్టంగ నెమ్మదిగవచ్చి అతడికి అడుగుదూరంలో మంచంమీద కూర్చుంది. నిన్నటరాతిలా అతడిని చూడగానే చుట్టుకుపోలేదు. ఇప్పుడు మళ్ళీ ఆ ప్రస్తావన తెచ్చాడు కాబోలు. గట్టిగ చెప్పాలి.

"ఏమిటలా ఉన్నావ్" ఆమెముఖాన్ని పరిశీలనగ చూడబోయాడు. బెడ్‌లైటు కాంతిలో సరిగ కనిపించటంలేదు భావాలు.

"అంత జడ పదార్థంలా ఉన్నావేమిటి?" చిన్నగ నవ్వుతు చెయ్యిపట్టి దగ్గరకు లాక్కున్నాడు. బిందు విడిపించుకొని లేవబోయింది. ఏ మాత్రం రాజులేవనివ్వలేదు ఆమెను.

నిముషాలు గంటలుగ మారుతున్నాయి.


## శ్రీ వేంకటేశ్వరా వ్యవసాయ శిక్షణా కేంద్రము

**(Regd. by Govt. of A.P.)**

వైశ్యా బ్యాంకు ఎదురుగా చిక్కడపల్లి, హైదరాబాద్-500020

**Training for Fieldman, Sub Assistant, Garden Supervisor Posts**

పైన తెల్పిన ఉద్యోగములను రాష్ట్ర వ్యవసాయ శాఖలో Zilla Parishad, Panchayath amithies, Sugar Factories లలో నెలకు Rs. 650/- జీతముపై Agriculture Technical Course complete చేసినవారు పొందగలరు.

7th Pass or 8th/SSC/Inter/Degree Pass or Fail అయినవారు ఈ Agriculture Technical Course కి అర్హులు. అటివారు 5 నెలలు Postal/regular గా Training పొందవలెను. Training Period లో SC/ST వారికి Rs. 150/- BC/EBC వారికి Rs. 130/- ఇతరులకు Rs. 100/- చొప్పున Stiphends ఇవ్వబడును. శిక్షణా కాలములో కావలసిన Books, Notes ఉచితంగా ఇవ్వబడును.

ఇతర వివరములకు, నిరీత Application Form కొరకు Rs. 2/- M.O. ద్వారాకాని, స్వయంగా గాని చెల్లించి 10 days లోపుగా పొందగలరు.

**PRINCIPAL.**

రాజు సిగరెట్ వెలిగిస్తు టైం చూసాడు. రెండయింది.

ఏమాలోచించావ్ బిందూ నిన్న నేను చెప్పింది ?

బిందుకు అమాంతం కోపం ముంచు కొచ్చింది. అతడి ఉనికే ఇప్పుడామెకు భరించ రానిదిగ ఉంది.

"అలా అడగటానికి నీకు మనస్సెలా ఒప్పుతుంది రాజూ ! అందరు ఏమను కొంటారు ? ఏదో పరువుగ బ్రతుకుతున్న దాన్ని.... ఇప్పుడు నీ కోసం బజారుకెక్క మంటావా ?" చివాలునలేస్తూ అంది.

రాజు ఆశ్చర్యపోతూ చూసాడు ఆమెవైపు. చూసేకొద్ది ఆమె ఆడమనస్సు ఏమిటో పూర్తిగా అర్థమవసాగింది. కొన్ని క్షణాలు ఏం మాట్లాడలేకపోయాడు. అసలు ఏం మాట్లాడాలో కొన్ని క్షణాలవరకు అర్థంకాలేదు అతడికి.

"అయితే నామీద ప్రేమ, నమ్మకం లేవన్న మాట !" చివరకు ఎలాగో అన్నాడు.

బిందుకు అతడి ప్రేమ అనే మాట వినగానే చిర్రెత్తుకొచ్చింది. ఒళ్ళు మండిపోయింది. ఆ ప్రేమేకదూ తనని ఇంతకి దిగజార్చింది. ఆ ప్రేమే తనని ఇంత నీచానికి పురికొల్పింది. ఇలాటి దరిద్రపు ప్రేమకోసమే తను తన భర్తని మోసం చేసింది. అవినీతికి పాల్పడింది. అసలు ఇప్పుడు ఆ మాట వింటుంటేనే కంపరంగా, అసహ్యంగా ఉంది. దాన్ని తొక్కెయ్యాలి. అణిచెయ్యాలి. పైకి లేవకుండా సమూలంగా పెరికివేయాలి. నాశనం చేయాలి. ప్రేమట.... ప్రేమ.... పనికిమాలిన ప్రేమ. తన జీవితాన్ని, పచ్చటి సంసారాన్ని నాశనం చేయబోయే ప్రేమ. ఛ.... ఛ....

"నీది ప్రేమకాదు రాజూ ! స్వార్థం, కామం. నీవు నిజంగా నన్ను ప్రేమిస్తే, పెళ్ళయి గౌరవంగా బ్రతుకుతున్నదానిని ఇలా లేచి రమ్మనవు. ప్రేమ త్యాగాన్ని కోరుతుందంటారు గాని, స్వార్థాన్ని కాదు. నేను నీతో రాను. రాలేను. ప్లీజ్.... నన్నొదిలేయి. ఇంకెప్పుడూ నాకు కనబడకు. నీ ప్రేమను నేను భరించ లేను. నా భర్తను, పిల్లలను, సంసారాన్ని వదులుకోలేను. నా జీవితాన్ని నాశనంచేయకు నలుగురిలో నన్నల్లరిపాలు చేయకు. నీతో వచ్చి సంఘంలో నీతిలేని ఆడదానిగా బ్రతక లేను" ఆవేశం, కోపం క్రమంగా దుఃఖంలోకి మారటంతో రెండు చేతులలో మొహం దాచుకొని చిన్నగా ఏడ్వసాగింది.

ఆమె మాటలు వింటున్న రాజు ముఖం తెల్లగా పాలిపోయింది. ఆశ్చర్యంతో, అవమా నంతో అతని ముఖం వాడిపోయింది. అంతు లేని బాధ, ఆవేదన అతడి ముఖంలో గూడు కట్టుకొన్నాయి. అతడికి ఏమనాలో తోచలేదు. అతడికి తల తిరిగినట్లయింది. చాలాసేపు రాయిలా చలనం లేనట్టు మౌనంగా వుండి పోయాడు. తరువాత మెల్లగా ఇలా అన్నాడు.

"బిందూ ! నీమీద వున్న విపరీతమయిన ప్రేమతో, నిజంగానే నేను చాలా స్వార్థంగా ఆలోచించాను. కాని ఈ స్వార్థం నా ఒక్కడి కోసం కాదు. మనిద్దరికోసం. ఈ మూడు రోజులు నువ్వు నాతో గడిపిన క్షణాలు చూసి, నాతో వచ్చేస్తావనే నమ్మకం కలిగి అలా అడిగాను. నీ ఇష్టం. నీకు నా ప్రేమకన్నా, నాకన్నా నీ భర్త, పిల్లలు, సంసారం ముఖ్యం అనుకొంటే నాతో రానక్కరలేదు. నీ ఆడ మనస్సు ఏమిటో అదిమటుకు పూర్తిగా అర్థం అయింది. పరువు, మర్యాదలు ఎక్కువను కొంటే ఈ నాలుగురోజులు నేను అర్ధరాత్రిళ్ళు వస్తుంటే ఎవరూ చూడలేదుకాబట్టి నీ పరువుకు భంగం రాలేదనుకుంటాను. ఇలా అంటు న్నందుకు క్షమించు. మాటవచ్చింది కాబట్టి అంటున్నాను. నీ మనస్సు కష్టపెట్టాలనికాదు. ఇంకెప్పుడూ మనం కలుసుకోము ఇదే మన ఆఖరి కలయిక మొత్తానికి ఆడదానివనిపించావ్ ! ఇంకెప్పుడూ నీ ముఖం చూడను" చెప్పి కళ్ళు గట్టిగా మూసుకొన్నాడు.

అతనికి ఇంకా ఎన్నో చెప్పాలని ఉంది. కాని ఎలా చెప్పాలో అర్థం కావటంలేదు. బిందు ఏడుపు తగ్గించి, అతని మాటలన్ని వింది. తరువాత అపరాధిలా తల వంచుకొంది. సమస్య చాలా సులభంగా తేలిపోయింది. గుండెలమీదినుంచి ఎంతో బరువు తీరినట్లు అయింది. అతడి మాటలు కొస్త బాధ కలిగించినా, పట్టించుకొనే స్థితిలో లేదు. అతడు త్వరగా వెళిపోతే బాగుండనుకుంది. హాయిగా నిద్రపోవచ్చు. రేపు సాయంకాలానికి ఆయన వొచ్చేస్తారు.

* * *

తూర్పు తెలతెలవారుతుంది. ఉదయం అయిదున్నర గంటలవుతుంది. భాస్కర్ ప్రయాణపుబడలికతో అలసటగా ఇంటికివచ్చి నెమ్మదిగా తలుపులు నెట్టాడు. అవి ఇట్టె తెరుచుకున్నాయి. అతడికి నిద్ర ముంచు కొస్తుంది. ఎప్పుడు మంచంమీదపడి నిద్ర



ఉమర్ ఖయ్యాం ?

జగన్నాధం, జోగినాధం బాగా తాగి, ఇంటిముఖం పట్టారు.


"ఒరేయ్ ! నీకు ఉమర్ ఖయ్యాం తెల్సా ?" అడిగాడు జగన్నాధం.

"ఎందుకు తెలీదు, ఇందాకా మనం తాగింది అదేకదా ! అన్నాడు జోగినాధం.

"పప్పులో కాలేశావ్. ఇందాకా మనకు విస్కీ గ్లాసులో పోశాడు చూడు; వాడే ఉమర్ ఖయ్యాం" చెప్పాడు జగన్నాధం

—ఎమ్. విశ్వశాంతివర్ధన్ (ఆలేరు)

డ్రింక్స్ —పండరీనాథ్





### ఫీజు

డా॥ కైలాసం రోగులదగ్గర మొదటిసారి పరీక్ష ఫీజు ఇరవైరూపాయలు. రెండోసారి పది రూపాయలు పుచ్చుకుంటాడు

ఈ విషయం తెలుసుకున్న జోగినాథం డాక్టర్ దగ్గరకొచ్చి "నమస్కారం డాక్టారూ! నేను మళ్ళీ వచ్చా" అన్నాడు.

"అలాగా! ఇదివరకు వాడిన మందులే మరికొన్నాళ్ళు వాడండి" అని పదిరూపాయలు పుచ్చుకున్నాడు డా॥ కైలాసం.

—కె. రుక్మిణి (మహబూబ్‌నగర్)

పోవాలా అని ఉంది. రాత్రంతా ప్రయాణం చేశాడు. సరియైన నిద్రలేదు. అప్పుడే కాదు వెళ్ళిన మూడు రోజులనుంచి కూడ సరియైన నిద్రలేదు. ఆఫీసుపని, పార్టీలు, .... సెకండ్ షో సినిమాలు వగైరా....వగైరా....

ఆఫీసుపని త్వరగా అయిపోవటంతో ఆ మధ్యాహ్నం బయలుదేరి సాయంకాలానికి రావాల్సింది. ఆ రాత్రికే బయలుదేరి ఉదయానికివచ్చేసాడు. నిద్ర కమ్ముకొచ్చేస్తుంది మధ్య గదిలోకివచ్చి 'బ్రీఫ్‌కేస్' ప్రక్కన పెట్టేడు. దొడ్లో పంచిశబ్దం వినబడుతోంది బిందులేచి నీళ్ళుపడుతుండాలి. పిల్లలవేపు చూసాడు. అమాయకంగా, అందంగ నిద్రపోతున్నారు. ఇద్దరు చిన్నవాళ్ళే. ఒకడికి రెండు సంవత్సరాలు, మరొకడికి నాలుగేళ్ళు ఇంకారాలేదు. భాస్కర్‌కు పిల్లలని చూడగానే ఎక్కడలేని ప్రేమ పుట్టుకొచ్చింది. చప్పున వొంగి ఇద్దరి బుగ్గలమీద ముద్దుపెట్టుకొని బెడ్‌రూమ్‌వేపు నడిచాడు. గదిలో కిటికీలు వేసుండటంవలన చీకటిగానే ఉంది. బెడ్‌లైటు కూడ లేదు. శబ్దంకాకుండ బూట్లయినా విప్పుకోకుండ మంచంమీద పడుకోబోయాడు.

తరువాత బిందుచూసి బూట్లువిప్పుతుందని తెల్సు. పడుకోబోతు ప్రక్కకుచూసాడు. బిందు కాబోలు పడుకొనిఉంది. భాస్కర్‌కు నవ్వొచ్చింది.

ఒక్కోసారి బిందు అలానే చేస్తుంటుంది. ఎప్పటికో తెల్లవారుజామునవచ్చే పంపునీళ్ళకోసం సరిగ నిద్రపోకుండ మాటిమాటికి మెలకువ తెచ్చుకొని నీళ్ళకోసంచూస్తుంటుంది నీళ్ళురాగానే అన్నినింపి టైం ఉంటే మళ్ళా వచ్చిపడుకొంటుంది. చప్పుడు కాకుండ నెమ్మదిగ ప్రక్కనపడుకొన్నాడు. పడుకొన్న వెంటనే నిద్ర వచ్చేసింది. ఎంత హాయిగా ఉంది.

* * *

ముఖంమీద నీళ్ళుపడటంతో భాస్కర్‌కు చాలకోపంవచ్చింది. మంచినిద్ర పాడు చేస్తున్నారు ఎవరో! వళ్ళుమండిపోతుంది. కళ్ళు తెరచి కోప్పడుదామనుకొన్నాడు. కాని కళ్ళు విప్పలేకపోతున్నాడు. విసురుగ మొహంమీద నీళ్ళు తుడుచుకొని ప్రక్కకు తిరగబోయాడు మరోసారి నీళ్ళుపడ్డాయి. ఎవరో బాగానే నీళ్ళతోకొట్టారు మొఖంమీద. ఉలిక్కిపడుతు తన్నుకువచ్చేకోపంతో మొహంమీద నీళ్ళు తుడుచుకొంటూ చిరాగ్గ. కోపంగలేచాడు బిందునే అయుంటుంది. బాగ చివాట్లువేయాలి సాయంకాలంవరకు లేపొద్దని గట్టిగ వార్నింగ్ ఇవ్వాలి.

లేచిచూస్తూనే ఆశ్చర్యపోయాడు. ఒక్కక్షణం అతడికి ఏమి అర్థంకాలేదు. అంతలో పిల్లల ఏడుపులు పెద్దగ వినపడినాయి. ఎవరెవరో ఎదురుగ ఉన్నారు. కిటికీలన్నీ తెరిచి ఉన్నాయి. వెలుతురు బాగలోనికి పడుతుంది ఏమైంది. బిందు ఏది?

"కొంచెం మీ ప్రక్కనచూడండి. బాగ మెలకువ వచ్చిందా! మీ భార్య మీ పక్కనే ఉంది" ఎవరో అన్నారు.

భాస్కర్ ప్రక్కకు తిరిగిచూసాడు. అతడి నిద్ర మత్తంత పూర్తిగ ఎగిరిపోయింది. మరుక్షణం పెద్దగ అరవబోయి, ఆపుకొని కళ్ళు పెదవిచేసి స్థాణువుల చూస్తుండిపోయాడు.

బిందు కనుగ్రుడ్లు పైకిపొడుచుకువచ్చి ఉన్నాయి. నాలుక బయటకువచ్చి ఉంది. మొహం భయంకరంగ ఉంది. కపెలా బిగుసుకొని ఉంది.

"ఎవరు? ఎవరిలాచేసారు?" భాస్కర్ బుర్ర శూన్యమయింది.

"దొంగలు కానట్టుంది. ఎక్కడి సామానక్కడేఉంది" ఎవరో అంటున్నారు.

అందరికి అతి విడ్డూరంగ, ఎంతో ఆశ్చర్యంకొల్పేది. ఏమంటే! చచ్చిన భార్య ప్రక్కన అతడు పడుకొని ఉండటమే.

అందరు గుసగుస, అనుమానంగ భాస్కర్‌ని చూడసాగారు అతడికి ఈ సంగతి తెలియదు. అందరూ అనుమానంగ అతడినే చూస్తున్నాగని, అతడి బుర్ర పూర్తిగ మొద్దుబారిపోయింది అతడు బిందునే చూస్తున్నాడు.

అసలేం జరిగిందో అక్కడున్న వారికే కాదు, పాపం భాస్కర్‌కుకూడ తెలియదంటే, అక్కడున్న వాళ్ళలో నమ్మే వాళ్ళెందరు? ✻


సభ్యులుగా చేరండి

ది ఆంధ్రప్రదేశ్ డెయిలి న్యూస్ పేపర్స్ & మాగజైన్స్ ఏజంట్స్ అసోసియేషన్ R. No.181/80 1-240. కొత్తపేట, మంగళగిరి - 522503 ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా అసోసియేషన్ యేర్పడి. పందలాది సభ్యులుగల పై అసోసియేషన్‌లో చేరదలచినవారు రు 25.00 M.O. గాని, డ్రాఫ్టుగాని, సెక్రటరీపేర పై అడ్రసుకు పంపగోరుచున్నాము.





సరముల బలహీనత, గుప్తరోగములకు ఉత్తమ చికిత్స. సుఖదాంపత్య జీవితమునకు. సుఖదీర్ఘ చర్మవ్యాధులకుసంప్రదించండి. 40 సం॥ల అనుభవంగల ప్రఖ్యాత సెక్స్ వైద్యులు

Dr. B. H. HANUMANTHA RAO
(Govt. Regd.)

ఆశా క్లినిక్

విజయ టాకీసువద్ద, విజయవాడ-2.



ప్రఖ్యాతి చెందిన!

ఖటావ్ మిల్లు వారి

★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూనిఫారంలు... వగైరాలకు

విజయ షో రూమ్

ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్

J.D. హాస్పటల్ రోడ్డు, గవర్నరుపేట......విజయవాడ-2.